తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, జనవరి 30, 2026 | సంపుటి-2 సంచిక-41 పేజీలు-11

The Largest Readers Local Digital Daily


## పటిష్టంగా భూ రికార్డులు

- రైతులకు భూతగాదాలు లేని జిల్లాగా తీర్చి దిద్దాలి
- పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం
- భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూభారతి భూ రీసర్వే కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



5




# బస్తీమే సవాల్

### పోటీకి ఆశావహుల తహతహ

## టికెట్ల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు

3

- గెలుపు గుర్రాల కోసం పార్టీల మల్లగుల్లాలు
- అభ్యర్థుల ఎంపికకు ప్రధాన పార్టీల కమిటీలు
- ఇప్పటికే కీలక సమావేశాల నిర్వహణ
- నేటితో ముగుస్తున్న మున్సిపాలిటీల్లో నామినేషన్ల పర్వం
- బల్దియాల్లో రంజుగా మారుతున్న రాజకీయం

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగుస్తుండటంతో మున్సిపాలిటీల్లో రాజకీయం రంజుగా మారింది. పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆశావహులు ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిలు సీనియర్ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లోని 75 వార్డుల్లో ఇప్పటికే మెజార్టీ వార్డుల్లో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో వార్డుకు ముగ్గురు నుంచి ఐదు మంది వరకు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది.. నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుండటంతో మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు గెలుపుగుర్రాల ఎంపికలో నిమగ్నమయ్యాయి. నామినేషన్లు దాఖలు చేసేందుకు శుక్ర వారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉండడంతో అభ్యర్థుల ఎంపికలో వేగం పెంచారు. తక్కువ సమయం ఉండడంతో ప్రధాన పార్టీల నేతలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా మారింది. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిష్టాత్మంగా తీసుకోగా, బీఆర్ ఎస్, బీజేపీ తమ సత్తా చాటుకు నేందుకు యత్నిస్తున్నాయి.

- మెదక్ ప్రతినిధి (సిరి న్యూస్)



## గేటును తొలగించారు..
# గోడలు మరిచారు

- రైతుల ఇబ్బందులు
- ఖాతరు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్న వెంచర్ నిర్వాహకులు

5

అధికారులు, వెంచర్ నిర్వాహకుల నిర్లక్ష్యం శంఖాపూర్ రైతుల పాలిట శాపంగా మారింది. ఇక వివరాల లోకి వెళ్తే మండల పరిధిలోని శంఖాపూర్ లో శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటు చేసి పరిసర పొలాల రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంచర్ లో ఏర్పాటు చేసిన గోడలు, గేటు వల్ల తమ పొలాలకు వెళ్ళే వీలు లేక పోవడం తో గత పంట కోత, అనంతరం ఈ సారి పంట నాట్లు ఆలస్యమయ్యాయి. గేటు, గోడలు తొలగిం చాలని రైతులు వెంచర్ వాళ్లకు కాళ్ళ వేళ్ల పడ్డా ససేమిరా అనడంతో, గత్యంతరం ప్రజావాణి లో కలెక్టర్, డీపీఓ యాదయ్య కు గతంలో ఫిర్యాదు చేశారు.

నార్సింగి, (సిరి న్యూస్)

### మున్సిపాలిటీ ఎన్నికలకు
# ప్రతిష్ట భద్రత

- ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలి
- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మెదక్ అదనపు ఎస్పి మహేందర్

4



## షోరూంలోనే వాహన రిజిస్ట్రేషన్

- జిల్లాలో అమల్లోకి నూతన విధానం
- కొనుగోలు చేస్తే సాయంత్రానికి పూర్తి
- జిల్లా రవాణాశాఖాధికారి వెంకటస్వామి

4





# గీతంలో భారత సాహిత్య సంస్కృతులపై చర్చాగోష్ఠి

- దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రసిద్ధ ప్రొఫెసర్లు

**పటాన్ చెరు, జనవరి 29, (సిరి న్యూస్) :** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సందర్భంలో సాహిత్యం, భావజాలం, సంస్కృతి, సామాజిక పరివర్తన పై విమర్శనాత్మక చర్చల కోసం ప్రముఖ పండితులు, విద్యావేత్తలను ఈ సింపోజియం ఒకచోట చేర్చింది. వలసవాద, ప్రారంభ ఆధునిక భారతదేశంలో సాహిత్యం, భావజాలం, సామాజిక ప్రతిఘటన' అనే అంశంపై అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన డాక్టర్ అమన్ దీప్ కౌర్, డాక్టర్ జగ్వీర్ సింగ్ లతో పాటు గీతం అధ్యాపకుడు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్ ఉపన్యసించారు. కులాన్ని పున:నిర్వచించడం, 1872 నాటి ఒక తెలుగు నవల' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ అల్లాడి ఉమ, ప్రొఫెసర్ ఎం.శ్రీధర్ కీలకోపన్యాసాలు చేశారు. ఒక నవల ఒకే సమయంలో కల్పితంగా, చారిత్రకంగా ఎలా ఉండగలదో ప్రొఫెసర్ శ్రీధర్ వివరించారు. శతాబ్దాలుగా ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థను అది చిత్రించడంలో దాని చారిత్రకత ఉందని, అయితే శ్రీరంగరాజు అనే విజయనగర రాజు లేకపోవడంలో దాని కల్పిత అంశం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. సోనాబాయి ఒక లంబాడా అమ్మాయి నుంచి నాయక కుటుంబ సభ్యురాలిగా మారడం కూడా వాస్తవికతను కల్పితంగా పునర్నిర్మించడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కథ ఎంపిక సూచించేదేమంటే, ఆమె లంబాడా మహిళగానే ఉండి ఉంటే, ఆనాటి కుల వివక్షతో నిండిన సమాజం ఈ నవలను అంగీకరించి ఉండేది కాదని, అయితే, అంటరాని కులాల పట్ల నవలా రచయిత వైఖరిని విమర్శించవచ్చన్నారు. ఈ విధంగా ప్రొఫెసర్ శ్రీధర్ సాహిత్యంలో ఆధునికత గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తి, హిందూ సమాజ వ్యవస్థకు కేంద్రంగా ఉన్న కులం, గిరిజన దృక్కోణాల ద్వారా శ్రీ రంగనాథ చరితము వంటి గ్రంథాలను పున:పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. వలసవాద స్థానిక సంస్కృతులలో లింగం, లైంగికత, నైతిక ఆందోళన' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో సంబల్ పూర్ లోని గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.మురళీధర్ శర్మ, వెల్లూరు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అధ్యాపకురాలు డాక్టర్ మీను బి., గీతం ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఆలోచింప జేసే ప్రసంగాలను అందించారు. వక్తలు లింగం, నైతికత, స్థానిక సాహిత్య సంప్రదాయాల మధ్య ఉన్న సంబంధాలను విశ్లేషించారు. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, ప్రొఫెసర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఈ సింపోజియం లో పాల్గొన్నారు. భక్తి, అంతర్గతత్వం, ఆధునిక భారతదేశంలో నైతిక-రాజకీయ కర్తలను రూపొందించడం' అనే కార్యక్రమంలో రెండో రోజు సింపోజియం ఆరంభమైంది. దేవ్ గఢ్ కళాశాలకు చెందిన డాక్టర్ శిఖా మహర్షి, రావెన్ షా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ఉర్మిశ్రీ బెడమట్ట, గీతం అధ్యాపకుడు డాక్టర్ అభిలాష్ ఉపన్యసించనున్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ 'సామాజికత యొక్క సాహిత్యం, భాషలు: కేరళ నుంచి కొన్ని గమనికలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారు. ఈ రెండు రోజుల సింపోజియం 'పరివర్తన దశలోని విషయాలు, పరివర్తనాత్మక గ్రంథాలు, ఆధునికత' అనే కార్యక్రమంతో ముగియనుంది. ఇందులో ముంబై లోని ఎస్ఎన్ డీటీ మహిళా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ధ్రుపది చటోపాధ్యాయ, షిల్లాంగ్ లోని ఈశాన్య హిల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సోమజ్యోతి మృధా, గీతం విశాఖ అధ్యాపకుడు ఫుజైల్ అసర్ సిద్దిఖీ ప్రసంగించనున్నారు. ఈ చర్చలు భారతీయ సామాజిక-సాంస్కృతిక సందర్భాలలో సాహిత్య ఆధునికత యొక్క పరిణామ స్వభావాన్ని, పరివర్తన చెందుతున్న విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తాయి. మన దేశం లోని సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలతో విమర్శనాత్మక సంబంధాన్ని పెంపొందిస్తూ, అంతర్-విభాగ సంభాషణకు ఒక శక్తివంతమైన వేదికను ఈ సింపోజియం అందజేస్తోంది.



# గచ్చిబౌలిలో ముగిసిన 8వ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026

- వివరాలు వెల్లడించిన పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గాడిపల్లి ప్రశాంత్
- 33 జిల్లాల నుండి 280 మంది క్రీడాకారుల భాగస్వామ్యం
- విజేతలకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక
- ప్రోత్సహిస్తే దివ్యాంగులు అద్భుతాలు సాధిస్తారు
- ఎ. సోనిబాలా దేవి, ఐ ఎఫ్ ఎస్

**పటాన్ చెరు, జనవరి 29, (సిరి న్యూస్) :** దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పెంచుకొని రాణించాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎ. సోనిబాలా దేవి, ఐ ఎఫ్ ఎస్ అన్నారు. గురు వారం గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారంతో నిర్వహించిన 8 వ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ - 2026 అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా సంబరాన్ని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎ. సోనిబాలా దేవి, ఐ ఎఫ్ ఎస్ ఎస్, తో పాటు ఆర్ ఆర్ ఎం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరిపాటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శారీరక వైకల్యాన్ని ప్రతిభతో జయించి, క్రీడా మైదానంలో పట్టుదల ప్రదర్శిస్తున్న క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి విచ్చేసిన 280 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో ఒడిశాలోని భువనేశ్వర్ లో జరగనున్న 24 వ జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. పారా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. శేఖర్ విస్లావత్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన జీవంజి దీప్తి లాంటి క్రీడాకారుల ప్రస్థానం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే పారా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి గాడి పల్లి ప్రశాంత్ మాట్లాడుతూ... ఈ మెగా ఈవెంట్ విజయవంతానికి సహకరించిన హోప్ ఫౌండేషన్ ఫౌండర్ విజయ్ కి, హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూషన్ అధినేత పటాన్ లయన్ ఉమ్మర్ ఖాన్ కి, గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేషన్ ఇన్‌చార్జ్ కన్నం మధుకి , సోషల్ యాక్టివిస్ట్ హుస్సేన్ కి అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ సీ ఐ ఈ సి సభ్యులు సింగరాపు బాబు,






పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వి. రామస్వామి, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అడ్వైజర్ తలారి సంజీవయ్య, కోశాధికారి నూకరాజు, పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# బస్తీమే సవాల్

## పోటీకి ఆశావహుల తహతహ

- గెలుపు గుర్రాల కోసం పార్టీల మల్లగుల్లాలు
- అభ్యర్థుల ఎంపికకు ప్రధాన పార్టీల కమిటీలు
- ఇప్పటికే కీలక సమావేశాల నిర్వహణ
- నేటితో ముగుస్తున్న మున్సిపాలిటీల్లో నామినేషన్ల పర్వం
- బల్దియాల్లో రంజుగా మారుతున్న రాజకీయం

### టికెట్ల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు

**మెదక్ ప్రతినిధి:జనవరి 29(సిరి న్యూస్) :** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగుస్తుండటంతో మున్సిపాలిటీల్లో రాజకీయం రంజుగా మారింది. పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆశావహులు ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిలు సీనియర్ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లోని 75 వార్డుల్లో ఇప్పటికే మెజార్టీ వార్డుల్లో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో వార్డుకు ముగ్గురు నుంచి ఐదు మంది వరకు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది.. నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుండటంతో మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు గెలుపుగుర్రాల ఎంపికలో నిమగ్నమయ్యాయి. నామినేషన్లు దాఖలు చేసేందుకు శుక్ర వారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉండడంతో అభ్యర్థుల ఎంపికలో వేగం పెంచారు. తక్కువ సమయం ఉండడంతో ప్రధాన పార్టీల నేతలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా మారింది. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిష్టాత్మంగా తీసుకోగా, బీఆర్ ఎస్, బీజేపీ తమ సత్తా చాటుకునేందుకు యత్నిస్తున్నాయి.జిల్లాలోని మెదక్,రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మునిసిపాలిటీల్లో నువ్వా.. నేనా అన్న విధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడు తుండగా, బీజేపీ సైతం ఆ రెండు పార్టీలకు దీటుగా గెలిచేందుకు ప్రయత్నిస్తోంది. కాగా, అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్షగా మారింది. అభ్య ర్థుల ఎంపిక కోసం సీనియర్ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీలు సమావేశమై చర్చించాయి. టికెట్లు ఆశిస్తున్న వార్డుల్లో ఆశావహులకు విజయావకాశాలు ఏమేర ఉన్నాయనేది కాంగ్రెస్ పార్టీ సర్వే నిర్వహిస్తోంది. ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్ చార్జీలు అభ్యర్థుల ఎంపిక కమిటీతో చర్చించి అభ్య ర్థులను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎంపిక చేసిన అభ్యర్థులు ఇప్పటికే తమ ప్రచారాన్ని గల్లీల్లో ముమ్మరం చేశారు. అభ్యర్థులందరికి చివరి రోజే బీ ఫాం ఇవ్వనున్నట్లు సమాచారం.

### అంతర్గత చర్చల ద్వారానే..

ఇదిలా ఉంటే, బీఆర్ఎస్ లో పలు వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. అయితే అభ్యర్థుల ఎంపిక బాధ్యత పార్టీ మునిసిపల్ ఎన్నికల ఇన్చార్జిలపై ఉంచగా, ఇన్చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు చర్చించి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన అధిష్ఠానం నియమించిన ఇన్చార్జిలు మునిసిపాలిటీల్లో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించి చర్చించారు. ఆశావహుల విజయావకాశా లపై కూడా బీఆర్ఎస్ పార్టీ వార్డుల్లో అంతర్గత సర్వే నిర్వహిస్తోంది. మునిసిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని పార్టీ పెద్దలు స్పష్టం చేశారు. అలాగే బీజేపీ ఈసారి నాలుగు మునిసిపాలిటీల్లో అన్ని వార్డుల్లో పోటీ చేసే విధంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జిల్లాలోని ఆయా మునిసిపాలిటీల్లో ఏయే వార్డు నుంచి ఎవరు పోటీ చేయాలనే విషయమై బీజేపీలో ఓ స్పష్టత వచ్చినట్లు సమాచారం. అక్కడక్కడ వార్డుల్లో అభ్యర్థుల మధ్య పోటీ ఉన్నా చర్చించి ఒక్కరే బరిలోకి దిగే విధంగా పార్టీ సీనియర్ నాయ కులు సమన్వయం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని మునిసిపాలిటీల్లో కూడా కొన్ని వార్డుల్లో పార్టీ అభ్యర్థులు ఖరారైనా ఇంకా కొన్ని వార్డుల్లో అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం వరకు అన్ని ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

### చేజిక్కించుకునేలా కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక వేగంగా కొన సాగుతోంది. ప్రత్యర్థులకు దీటుగా బలమైన అభ్య ర్థులనే బరిలోకి దింపేలా ఆ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. నాలుగు మునిసిపాలిటీల్లో చైర్మన్ పీఠాలే లక్ష్యంగా తమ సత్తా చాటేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. అలాగే బీఆర్ఎస్ లో వార్డులవారీగా అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార బాధ్యతల వరకు నియోజక వర్గ ఇన్చార్జిలే పర్యవేక్షిస్తున్నారు.మెదక్ జిల్లాకు ఎమ్మెల్సీ ఫారుఖుస్సేన్ మునిసిపాలిటీ ఇన్చార్జి గా నియమించింది. మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో సమన్వయం చేసుకుంటూ అయన ముందుకు సాగనున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు సాధించి తమ సత్తా చాటుకోవాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకు సాగుతోంది. అభ్యర్థుల ఎంపిక లోనూ ఆచితూచి వ్యవహరిస్తోంది. అభ్యర్థుల ఎంపికలో యువతరానికి, మహిళలకు ప్రాధ్యాత ఇవ్వాలని భావిస్తోంది. వార్డుల్లో గత పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి వచ్చిన ఓటు బ్యాంకుకు అద నంగా తెచ్చుకుని తమ సత్తా చాటే దిశగా కసరత్తు చేస్తోంది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి సత్తా చాటుకునే విధంగా అభ్యర్థులను నిలిపి గెలిచే విధంగా వ్యూహ రచన చేస్తోంది.

మునిసిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునేం దుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగు తుంటే. తాము కీలకంగా వ్యవహరించే విదంగా బీజేపీ పావులు కదుపుతోంది. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలను చేజిక్కించుకోవాలని అధికార పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తీవ్రంగా శ్రమిస్తుండగా బిఆర్ఎస్ నుంచి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లతో పాటు పార్టీ ఇన్చార్జిలు ముందుకు సాగుతుంటే.. ఈ ఎన్నికలతో సత్తా చాటాలని అధికార, ప్రతి పక్ష పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తామేమి తక్కువ కాదని, కేంద్రంలో మోదీ సర్కార్ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తమను విజయపథం లోకి ముందుకు నడిపిస్తాయని బీజేపీ నాయకులు ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే, మునిసిపాలిటీల్లో పోటీ చేసే విషయమై కొందరికి ఆయా పార్టీలు కొందరికి అనధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారు ప్రచారం ప్రారంభించారు.







# మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతిష్ట భద్రత

- **ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలి**
- **నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మెదక్ అదనపు ఎస్పీ మహేందర్**

**నర్సాపూర్ జనవరి 29 (సిరి న్యూస్) :** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ పట్టణంలోని నామినేషన్ కేంద్రాలను మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, నర్సాపూర్ సీఐ సిఐ జాన్ రెడ్డి ఆర్డిఓ మైపాల్ తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ హాల్స్ అభ్యర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులను పరిశీలించారు. ఏర్పాట్లు పై అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ శాంతి భద్రతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. నర్సాపూర్ లో మూడు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సముచితంగా ఉన్నాయని అన్నారు మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో మొత్తం 87,513 మంది ఓటర్లు ఉండగా పురుషులు 42,306 స్రీలు 45,307 మంది ఓటర్లు ఉన్నారు అని వివరించారు.. గత అసెంబ్లీ ఎన్నికలలో మెదక్ జిల్లా పోలింగ్ శాతంలో రాష్ట్రంలో 2 రెండవ స్థానం పార్లమెంట్ ఎన్నికలలో మూడవ స్థానం గ్రామ పంచాయతీలో ఎన్నికలలో ఐదవ స్థానం నిలిచింది అన్నారు ఫిబ్రవరి 11 జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో 100 శాతం పోలింగ్ జరగాలనే లక్ష్యంతో జిల్లాలో ఓటర్ల అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను అభ్యర్థులు తూచా తప్పకుండా పాటించాలని నామినేషన్ పత్రాలలో తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని, నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో అభ్యర్థులందరూ ప్రశాంతంగా తమ నామినేషన్లను దాఖలు చేసుకోవాలి.ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి లేదని శాంతిభద్రతలకు విగ్రహం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి మున్సిపల్ అధికారులు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు..



# షోరూంలోనే వాహన రిజిస్ట్రేషన్

- **జిల్లాలో అమల్లోకి నూతన విధానం**
- **కొనుగోలు చేస్తే సాయంత్రానికి పూర్తి**
- **జిల్లా రవాణా శాఖాధికారి వెంకటస్వామి**

**మెదక్ ప్రతినిధి:జనవరి 29(సిరి న్యూస్) :** నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు కొనుగోలు చేసేవారు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సిన అవసరం ఉండదు. కార్లు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసిన వారు ఇకపై షోరూంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు. రవాణా శాఖ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ విధానం ఈ నెల 24 నుంచి జిల్లా వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందని జిల్లా రవాణా శాఖాధికారి వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలో కేంద్రంలోని న్యూ వాసు హీరో మోటార్స్ షోరూంలో వాహనదారులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 23 వరకు కొనుగోలు చేసిన వాహనాలకు మాత్రం రవాణా శాఖ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరుగుతుందని డీటీఓ తెలిపారు. వాణిజ్య వాహనాలకు సంబంధించి రవాణా శాఖ కార్యాలయానికే రావాలని పేర్కొన్నారు. మిగతా వాహనాల(కార్లు, ద్విచక్రవాహనాలు)కు షోరూం డీలర్లే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేస్తారని తెలిపారు. వాహనదారుడు షోరూమ్ లో ఉదయం వాహనాన్ని కొనుగోలు చేస్తే సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని తెలిపారు. ఒకవేళ సాయంత్రం కొనుగోలు చేస్తే మరుసటి రోజు ప్రక్రియ చేస్తారని పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన పత్రాల(ఇన్వా[illegible]ఫారం-21, 22,, ఇన్సూరెన్స్, చిరునామా ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ , పాన్ కార్డు వాహనాల ఫొటో)లను డీలర్లే ఆన్లైన్లో అప్లోడ్ చేయనుండగా.. రవాణా శాఖ కార్యాలయంలో పరిశీలించి రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు. ఆపై గతంలో మాదిరిగానే స్పీడ్ పోస్ట్ ద్వారా వాహన యజమానికి కార్డు చేరుతుందని చెప్పారు. ఈ ప్రక్రియలో వాహనదారులకు సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం ద్వారా ఉద్యోగులు ఎన్ఫోర్స్మెంట్తో పాటు ఇతర సేవలపై పూర్తిగా దృష్టి సాధించే అవకాశముంటుంటుందని డీటీఓ వెల్లడించారు. ఈ కొత్త విధానంతో వాహనదారులకు రాకపోకలు. రవాణా ఖర్చు.. సమయం వృథా కాకుండా ఉంటుందన్నారు. నిత్యం రవాణా శాఖ కార్యాలయంలో సుమారు 50 రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 షోరూమ్ ల్లో జరగనున్నాయి. ఇప్పటికే షోరూం డీలర్లకు ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మోటార్స్ ప్రొప్రైటర్ బండ నరేందర్, బద్రినాథ్, వాహనదారులు, రవాణా శాఖ సిబ్బంది సందీప్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గేటును తొలగించారు.. గోడలు మరిచారు

- రైతుల ఇబ్బందులు
- ఖాతరు చేయకుండా

మొండిగా వ్యవహరిస్తున్న వెంచర్ నిర్వాహకులు



**నార్సింగి, జనవరి 29 (సిరి న్యూస్):** అధికారులు, వెంచర్ నిర్వాహకుల నిర్లక్ష్యం శంఖాపూర్ రైతుల పాలిట శాపంగా మారింది. ఇక వివరాల లోకి వెళ్తే మండల పరిధిలోని శంఖాపూర్ లో శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటు చేసి పరిసర పొలాల రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంచర్ లో ఏర్పాటు చేసిన గోడలు, గేటు వల్ల తమ పొలాలకు వెళ్ళే వీలు లేక పోవడం తో గత పంట కోత, అనంతరం ఈ సారి పంట నాట్లు ఆలస్యమయ్యాయి. గేటు, గోడలు తొలగించాలని రైతులు వెంచర్ వాళ్లకు కాళ్ళ వేళ్ల పడ్డా ససేమిరా అనడంతో, గత్యంతరం ప్రజావాణి లో కలెక్టర్, డీపీఓ యాదయ్య కు గతంలో ఫిర్యాదు చేశారు. రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. కలగ జేసుకున్న స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి గేటుకు వేసిన తాళం చెవులు రైతులకు అందజేశారు. కానీ, దాని వల్ల సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోగా, వెంచర్ వారు మళ్ళీ గేటుకు తాళం వేశారు. ఆ విషయమై "సిరి న్యూస్" పత్రికలో కథనాలు ప్రచురితం కాగా స్పందించిన డీపీఓ యాదయ్య డీ.ఎల్.పీ.ఓ యాదయ్య ను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 21 న డీ.ఎల్.పీ.ఓ యాదయ్య వెంచర్ కు చేరుకుని ఇంచార్జి ఎం.పీ.ఓ అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక సమక్షం లో రైతులతో చర్చించి, వెంచర్ కు ఇచ్చిన అనుమతులు, ఏర్పాటు చేసిన గోడలు, గేటు పై సమగ్ర విచారణ చేపట్టారు. పర్యవేక్షణ లో వెంచర్ కు ఓపెన్ వెంచర్ గా అనుమతి పొందారని, గోడలు గేటు ఏర్పాటు చేయడం అక్రమం అన్న విషయం తెలుసుకున్నారు. వెంచర్ పై జరిపిన పర్యవేక్షణ నివేదికను డీపీఓ యాదయ్య కు పంపారు.

ఇదిలా ఉండగా, ఇంత జరిగినా మొండిగా వ్యవహరిస్తున్న వెంచర్ వారు 27 న కేవలం గేటును మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్నారు. అసలే ఆలస్యంగా నాట్లు వేశామని, ఆ నాట్లు కూడా పక్క వెంచర్ వారితో బ్రతిమిలాడుకుని, వారి వెంచర్ గుండా వెళ్ళి వేసుకున్నామని, గోడలు తొలగించక పోవడంతో తమ కథ మళ్ళీ మొదటికే వచ్చిందని వాపోతున్నారు. తాము రైతుల మని, వ్యవసాయం చేస్తే తప్ప బ్రతకలేమని, వెంచర్ వారి వ్యవహారం తో తమకు చావే శరణ్యం అని బాధ పడుతున్నారు. తూతూ మంత్రంగా గేటును తీసివేసి, గోడ తొలగించ కుండా మొండిగా వ్యవహరిస్తున్నా ఇంత వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, రైతులంటే అంత చులకన నా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై స్థానిక విలేకరులు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య ను వివరణ కోరగా డీపీఓ కు తాను వెంచర్ పై నివేదిక పంపించానని, గేటును మాత్రమే తొలగించారన్న విషయం కూడా నివేదికలో పేర్కొన్నానని తెలిపారు. రైతులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చిందని, డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. డీపీఓ యాదయ్య తదుపరి ఆదేశాల కోసం వేచి చూస్తూ, వెంచర్ గోడలు తొలిగేది ఎప్పుడో, రైతుల ఇబ్బందులు తీరేది ఎప్పుడో వేచి చూడాల్సిందే.






# పటిష్టంగా భూ రికార్డులు

- రైతులకు భూతగాదాలు లేని జిల్లాగా తీర్చి దిద్దాలి
- పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం
- భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూభారతి భూ రీసర్వే కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జనవరి 29(సిరిన్యూస్) :** జిల్లాను భూ తగాదాలు లేనీ జిల్లాగా తీర్చిదిదలని,ప్రతి భూ కమతానికి సరైన నక్ష,మ్యాప్,హద్దులను నిర్ణయించి,పటిష్టమైన భూ రికార్డులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం కోసం మెదక్ మండలంలోని పైలెట్ గ్రామ పంచాయతీ అయిన పాషాపూర్ లో గ్రామసభ నిర్వహించారు. భూ భారతి చట్టం భూముల రీసర్వే కోసం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు.పాషాపూర్ గ్రామంలో భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహించుకోవడనికి గ్రామ సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భూ భారతి భూముల రీసర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు పక్కగా భూ హద్దులు, భూమి యొక్క నక్ష, మ్యాప్ లను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులను తయారు చేయడమే అని అన్నారు. ప్రతి కమతానికి రీసర్వే చేసి రైతులకు భూ తగాదాలు లేకుండా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. డిజిటల్ సర్వే తో హద్దుల నిర్ణయించి ,అక్షాంశ రేఖాంశాలతో సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే తో భూ హద్దులు చెరిగి పోకుండా ఉంటాయని, భూమి ఆక్రమణలకు గురి కాకుండా ఉంటుందన్నారు. ఈ రీసర్వే అనంతరం రైతులు భూమిని ఎక్కడకు వెళ్లిన లేదా విదేశాల్లో సైతం తన భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. తర్వాత రోజుల్లో ఈ గ్రామాన్ని నమూనాగా తీసుకొని జిల్లాలోని మరో 23 గ్రామాల్లో భూ భారతి భుముల రీసర్వే చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న భూములాన్ని రీసర్వే చేసి భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపల్‌లో 52 నామినేషన్ల స్వీకరణ

**తూప్రాన్ జనవరి 29 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు 52 నామినేషన్లను స్వీకరించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు తొలి రోజు నాలుగు నామినేషన్లు రాగా రెండవ రోజు 52 నామినేషన్లతో ముగిసిన ప్రక్రియ తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 16 వార్డులు ఉండగా రెండవ రోజు నామినేషన్ ప్రక్రియలో 56 నామినేషన్లు వేశారని ఈరోజు అన్ని పార్టీల వారు అధిక సంఖ్యలో నామినేషన్లు వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నుండి 28 కాంగ్రెస్ పార్టీ నుండి 15 బిజెపి పార్టీ నుండి 08 బి ఎస్ పి పార్టీ నుండి ఒకటి రాగా రెండు రోజుల నామినేషన్ ప్రక్రియలో భాగంగా వచ్చిన 56 నామినేషన్లను స్వీకరించినట్టు తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఒకటవ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ సతీమణి రజిని వేశారు ఆరవ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొక్కొండ సమత కాశిరెడ్డి వేశారు 12 వ వార్డు నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా అరుణ వెంకట్ గౌడ్ వేశారు కార్యక్రమంలో తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నామినేషన్ల సందర్భంగా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేసి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఎస్ఐ గంగరాజు ఎస్ఐ 2 జ్యోతి పర్యవేక్షించారు కార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు



## శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

**శివంపేట జనవరి 29 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండలం గూడూరు లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాల మందిరాలను నిర్మించి భక్త జనులకు దర్శన భాగ్యం కల్పించిన గుడూర్ గ్రామానికి చెందిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులకు అభిషేక అర్చనలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రం పఠణము, దత్తాత్రేయ స్వామి హారతి ఆలయ పూజారులు శక్తి తివారి ఆశు తివారి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజారమణగౌడ్ పెద్దగౌని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ ఆర్. బిక్షపతి యాదవ్ శివంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ కొడకంచి సుదర్శన్ గౌడ్ బాసంపల్లి పోచగౌడ్ రమేష్ గుప్తా కొండల్ కల్లూరి రాజు కె.వెంకటేష్ యాదగిరి భానుచారి సత్యనారాయణ గౌడ్ శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం

- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి
- గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్




**టేక్మాల్ జనవరి 29 : సిరి న్యూస్ :** టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి మూడవ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘమాస శుద్ధ ద్వాదశి శుక్రవారం తేది 30-01-2026 రోజున శ్రీ ఆంజనేయ స్వామివారి మూడవ తృతీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా మహోత్సవాలు కొనసాగుతాయని గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు మన హిందూ ధర్మానికి సూచికగా నిలుస్తాయని అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని నిత్యం పూజిస్తే సకల సంతోషాలు కలుగుతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని మనవి. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## రామాయంపేటలో రెండో రోజు 51 నామినేషన్లు దాఖలు

- మొత్తం 58 మంది అభ్యర్థులు



**రామాయంపేట, జనవరి 28 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలో రెండో రోజు గురువారం నాడు 51 మంది నామినేషన్లు దాఖలు చేశారు.. స్థానిక మున్సిపాలిటీలో 12 వార్డు లు ఉన్నాయి.. ఇందుకు సంబంధించి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ తో పాటు బిజెపి తన అభ్యర్థులను పోటీలో దింపుతుంది. గతంలో రామాయంపేట మున్సిపాలిటీ నీ టీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది.. తిరిగి మున్సిపాలిటీ మీద తమ జెండానే ఎగురవేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారు. అలాగే ఈసారి మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవడానికి అధికార పార్టీ కాంగ్రెస్తో పాటు , బిజెపి తన ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది.. కాగా రెండో రోజు కాంగ్రెస్ 24, టిఆర్ఎస్ 13, బిజెపి 10, నాలుగు ఇండిపెండెంట్ లు నామమేషన్లు వేశారు.. అయితే ఇంతవరకు ఎవరు కూడా ఏ పార్టీ బీఫాంలు దాఖలు చేయలేదు. శుక్రవారం నాడు నామినేషన్లకు ఆకరీ తేదీ కావడంతో తప్పనిసరిగా ఆ రోజు వివిధ పార్టీలు తమ అభ్యర్థులకు బీఫారం అందజేయాల్సి ఉంటుంది..



### మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు

- మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తడాఖా చూపిస్తుంది
- మండల టిఆర్ఎస్ నాయకుడు ఉదయ్ రంజన్ గౌడ్



**మనోహరాబాద్, జనవరి 29. సిరి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే ప్రజలు తిరస్కరిస్తారని గ్రహించి, ప్రజల ఏకాగ్రతను దెబ్బతీయడానికి టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు సిట్ నోటీసులు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు తెరలేపిందని మనోహరాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ ఆరోపించారు. దాంట్లో భాగంగానే మాజీ మంతులైన కేటీఆర్ కు, హరీష్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చి వారిని విచారణకు పిలిచారన్నారు. కానీ ఈ విచారణకు ప్రభుత్వానికి అనుకున్నంత మైలేజ్ రాలేదని, ఇలా అయితే మున్సిపల్ ఎన్నికల్లో గట్టెక్కడం కష్టమని భావించి ఇప్పుడు ఏకంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు నోటీసులు అందజేసిందని, ఎన్నికలు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెమటలు పడుతున్నాయని, అందుకే డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా ఏదో ఒక నోటీసులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ఇవ్వడం, విచారణ పేరిట కాలక్షేపం చేయడం, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ప్రజలందరికీ అర్థమైందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత రెండు సంవత్సరాలుగా కాలక్షేపం చేస్తూ, తీరా ఎన్నికలు రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులపేరు పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, మల్లొకసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని, ఈ రెండు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీలో కూడా నయా పైసా అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు పసిగట్టారని గుర్తు చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని, అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధమయ్యారని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ జోస్యం చెప్పారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కౌడిపల్లి జనవరి 29 ( సిరి న్యూస్) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ బాలరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్ వాలీబాల్, ఖోఖో క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ బాలరాజ్ లు మాట్లాడుతూ.... వాలీబాల్ బాలురులోలో 5 క్లస్టర్ టీములు పాల్గొనగా రాయిల పూర్, కౌడిపల్లి ద్వితీయ, వాలీబాల్ బాలికలను 2 కస్టర్లు పాల్గొనగా బుజరంపేట్ ప్రథమ, వెల్మకన్న ద్వితీయ, ఖోఖో బాలికలలో లో 2 క్లస్టర్ల టీంలలో సలాబత్ పూర్ ప్రథమ, వెల్మకనే ద్వితీయ స్థానంలో గెలుపొందారు అని అన్నారు. మండలంలోని ఐదు క్లస్టర్లలో గ్రామస్థాయి క్రీడ పోటీలు నిర్వహించి మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గంలో ఆడుతాతన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో క్రీడలను ఎంపిక చేసి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో , పిడిలు విజయ కుమార్, శేఖర్, పూర్ణచంద్, పీఈటీ లు కృష్ణగౌడ్, అజీమ్, రాయిలపూర్ సర్పంచ్ కుర్మ స్వప్న శేకులు, ఆయా గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేస్తాం

- నేడు తూప్రాన్‌లో మెదక్ ఎంపీ ర్యాలీ
- బీజేపీ నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజ్



**మనోహరాబాద్, జనవరి 29. సిరి న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేస్తామని గజ్వేల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్, కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు ఉదయం 10గంటలకు బిజెపి పార్టీ అభ్యర్థుల నామినేషన్ ఉన్నందున ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు , జిల్లా అధ్యక్షులు వస్తున్నారని తెలిపారు. తూప్రాన్ లో నిర్వహించి వారి ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

# అమల్లో ఎలక్షన్ కోడ్

- అనుమతులు తప్పనిసరి



**తూప్రాన్ జనవరి 29 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ రెండ వసాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నిర్వహించే ర్యాలీలు ఊరేగింపులు మరియు డీజే సౌండ్‌ల ప్రచారానికి సంబంధించిన వాహనాలకు వినియోగానికి ముందస్తుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ రంగ కృష్ణ తెలిపారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా డీజే సౌండ్‌లతో ఊరేగింపుగా వెళ్లినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు కావున ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు ముందుగానే మున్సిపల్ కార్యాలయం మరియు సంబంధిత పోలీస్ శాఖను సంప్రదించి అనుమతులు పొందాలని సూచించారు 50 వేల రూపాయలకు మించి నగదు తీసుకెళ్లాలనుకున్న వాళ్లు సరైన పత్రాలతో ముందు జాగ్రత్తగా ఉండాలని ఎలక్షన్ కోడ్ మున్సిపల్ పరిధిలో అమల్లో ఉన్నందున ప్రజలు వ్యాపారస్తులు జాగ్రత్త వహించాలని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు..

## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ అనిల్, ఎంపీడీవో ప్రశాంత్



**జనవరి 29 సిరి న్యూస్ :** చిలిపిచేడ్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా చిలిపి చెడు టు ఫైజాబాద్ టీం ల మధ్య వాలీబాల్ పోటీలు జరిగాయి. కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రశాంత్, స్థానిక సర్పంచ్ జుల అనిల్ కుమార్ ప్రారంభించారు. వాలీబాల్ పోటీలలో ఫైజాబాద్ టీం విజయం సాధించారు. అలాగే చిలిపిచేడ్ టు గౌతాపూర్ క్లస్టర్ టీం కబడ్డీ పోటీలలో చిలిపిచేడ్ టీం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ తిరుపతి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, అశోక్,మోహన్ క్రీడాకారులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## జోరందుకున్న నామినేషన్ల పర్వం

**మెదక్ జనవరి 29 (సిరిన్యూస్) :** రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మెదక్ మున్సిపాలిటీ లో గురువారం 2వ రోజు నామినేషన్లు జోరందుకున్నాయి. మొత్తం 103 నామినేషన్లను స్వీకరించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి రోజు 12 నామినేషన్లు దాకలు చేయగా రెండవ రోజు 103 మంది అభ్యర్థులు నామినేషన్ చేసుకున్నారు. అందులో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 41, బిఆర్ఎస్ 36, బీజేపీ 15, ఏఐఎంఐఎం 02, ఇండిపెండెంట్ అభ్యర్థులు 09 మంది దాఖలు చేశారన్నారు. ఇప్పటి వరకు మెదక్ మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను 115 నామినేషన్లు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ అబ్జర్వర్ రవి కిరణ్ ఐఎఫ్ఎస్, మరియు ఎక్స్పెర్చర్ అబ్జర్వర్ జుల్ఫికర్ అలీ,మెదక్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. నామినేషన్లు స్వీకరించెందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నామినేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆర్ ఓ లకు సూచించారు.

# భారీర్యాలీతో పులిమామిడి మమతనామినేషన్ దాఖలు





**సదాశివపేట. జనవరి 29. (సిరి న్యూస్)** : సదాశివపేట మున్సిపల్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పులిమామిడి మమత రాజు దంపతులు తన వార్డు ప్రజలం దరితో కలిసి భారీ ఊరేగింపుతో గురువారం పాతకేరిలోని పిఎంఆర్ గణేష్ మండపం నుండి వార్డు సభ్యులు నాయకులు, మిత్రులు శ్రేయోభిలాషులందరితో కలిసి బాణాసంచా కాలుస్తూ తన వార్డు గుండా ఊరేగింపుగా వెళ్లి తమ సతీమణి అయిన పులిమామిడి మమత యొక్క నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జయశ్రీ కి అందజేశారు. నామినేషన్ ప్రతి పాధకులుగా పద్మ మాణిక్యం, ఆంజనేయులు గౌడ్ వ్యవహ రించారు. ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటి చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటి డైరెక్టర్ చిర్రు, ఈశ్వర్ మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు), ముదిరాజ్ సంఘం నాయకులు చాపల హనుమంతు, బంటు రవి, కంది మల్లేష్, నందు, నల్ల మల్లేశం, వెంకట్, పి. ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము, చోటు, జబ్బార్, ఫహీం, షకీల్, జాంగీర్, సంగన్న, కోసిగె కృష్ణ, వినయ్, వేణు, వెంకటేశం, చీలం సురేష్, మనోజ్, అఖిల్, సోమ శంకర్, పరమేష్, సుభాష్, పరమదాసు మరియు మహిళలు మాధవి, శశికళ, స్వరూప, ఉషాకిరణ్ యూత్ సభ్యులు, మార్కండేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

▪ అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ





**ఝరాసంగం జనవరి29 సిరి న్యూస్ :** జహీరాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుశీల గురువారం ఝరాసంగం మండలం పొట్టిపల్లి, ఎల్గోయి గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో పిల్లల ఎత్తులు, బరువుల నమోదు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం వివరాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. నాణ్యమైన పోషకాహారం తప్ప నిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్య స్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆమె ఆదేశించారు. వారి వెంట సూపర్‌వైజర్ అనితా కుమారి ఉన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో నామినేషన్ల సందడి

▪ రెండవ రోజు 76 నామినేషన్లు







**గుమ్మడిదల రూరల్ , జనవరి 29 ( సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపాలిటీలో రెండవ రోజు 76 నామినేషన్లు దాఖలయ్యాయి గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికల్లో నామినేషన్లు జోరుగా కొనసాగాయి మొదటి రోజున నామినేషన్లు బిజెపి పార్టీ తరపున 3 కాంగ్రెస్ పార్టీ తరుపున 3 నామినేషన్లు కాగా రెండవ రోజున 76 నామినేషన్ దాఖలు అయ్యాయి కాంగ్రెస్ పార్టీ తరపున 26. బిఆర్ఎస్ పార్టీ తరపున 23. బిజెపి పార్టీ తరపున 14. రిజిస్టర్డ్ పార్టీస్ తరపున 1. ఇండిపెండెంట్ అభ్యర్థులు 12 . నామినేషన్లు దాఖలు చేశారు నామినేషన్లకు ఈనెల 30 వరకే గడువు ఉంది రెండవ రోజు గురువారం 76 నామినేషన్లు కాగా శుక్రవారం మూడవ రోజున నామినేషన్ల కోసం అభ్యర్థులు పోటెత్తానున్నారు ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనట్టు తెలుస్తుంది

## కాంగ్రెస్ అభ్యర్థి రేణుక

# శ్రీనివాస్ గౌడ్ నామినేషన్



**సదాశివపేట. జనవరి 29. (సిరి న్యూస్) :** 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా రేణుక శ్రీనివాస్ గౌడ్ గురువారం నాడు బాణాసంచా పేలులతో, వార్డు ప్రజలతో భారీ ఎత్తున ర్యాలీతో నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఒక అవకాశం ఇచ్చినట్లయితే వార్డును సుందర వందనంగా తీర్చిదిద్దుతానని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ తో కలిసి నామినేషన్ దాఖలు వేయడం జరిగింది.

# మేడికుంద గ్రామంలో గ్రామ సభ



**అందోల్ జనవరి 29 (సిరి న్యూస్)** :వట్పల్లి మండలం మేడికుంద గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామ సర్పంచ్ శ్రీమతి నాలచెరు చంద్రకళ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని సమస్యలు సమావేశంలో చర్చించి , చేయాల్సిన పనులు ఏవో నిర్ణయించారు. త్రాగు నీరు సమస్యలు త్రాగు నీరు విడిచే మనిషి గూర్చి మురికి కాలువల శుభ్రత, చెత్తను విచ్చల విడిగా వేయకుండా నియంత్రణ పల్లె ప్రకృతి లోని బోర్ బావిని సదుపయోగం నర్సరీ సక్రమంగా నిర్వహణ మరియు స్థలం మార్చుట గూర్చి విద్యుత్ లైట్స్ , గ్రామంలోని యు.కే.జి వయసు ఉన్న పిల్లలు కొత్తగా ప్రారంభం అయిన ప్రీప్రైమరి పాఠశాలలో పంపుట గూర్చి పాఠశాలలో మొరం ఏర్పాటు పానాది దారుల వెంట మొరం పంచాయతి భవనం దగ్గర రెండు స్థంబాల మధ్య కరెంటు తీగ వేయడం. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరేనోళ్ళ నిర్మల , వార్డ్ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్ , మాజీ యం. పి. టి. సి శంకరప్ప, మాజీ సర్పంచ్ నాగయ్య, విట్టల్, సార ప్రవీణ్ గౌడ్ , డీలర్ బేతయ్య , సాయికృష్ణ హెడమాస్టర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్, ఇంద్రేశంలలో 129 నామినేషన్లు దాఖలు

**పటాన్ చెరు, జనవరి,29 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల లో భాగంగా గురు వారం నాడు పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీ లలో మొత్తం 129 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లు దాఖలు చేశారు. మునిసి పాలిటీల ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు నామినేషన్లు ఉత్సాహంగా కోన సాగాయి. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 26 వార్డులకు గాను 66 నామినేషన్లు దాఖలు. చేశారు. ఇందులో కాంగ్రెస్ 28, బిజెపి 15, బిఆర్ఎస్ 17, బిఎస్పి 1, జనసేన.1, ఇండిపెండెంట్.4 లు తమ తమ నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో 18 వార్డులకు గాను 63, నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో కాంగ్రెస్.. 20, బిజెపి ...13, బిఆర్ఎస్ 21, స్వతంత్ర్య అభ్యర్థులు 09, మంది ఉన్నారు.అభ్యర్థులు ఎంతో ఉత్సాహంగా అభిమానులు, బంధు మిత్రులు వెంట రాగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

# నేటి నుండి శ్రీ తుంబురేశ్వర స్వామి ఉత్సవాలు



**టేక్మాల్ జనవరి 29: సిరి న్యూస్ :** టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలోని కాకతీయుల నాటి కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబురేశ్వర స్వామి ఉత్సవాలు ఈనెల 30వ తేది నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వామివారి ఉత్సవాలను జరుగుతాయని ఆలయ పూజారి వైద్య రవి కోటి రామశర్మ తెలిపారు. ఈ ఉత్సవాలను శ్రీ మదనానంద స్వామి దివ్య ఆశీస్సులతో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ తుంబురీశ్వర స్వామి దేవాలయము కాకతీయుల కాలం నుంచే నిర్మితమైనదని ఇచ్చటగల శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. క్రీస్తుశకం 11 వ శతాబ్దానికి చెందినవి అని ఆలయ శిలా శాసనాలు తెలుపుతున్నాయి దేవ స్థలము బహి ప్రాంగణము పై సంస్కృతిని కనువిందు చేస్తున్నట్టుగా చుట్టు శిల్ప స్తంభాలు మరోవైపు లక్ష్మి మరోవైపు మహంకాళి సరస్వతి దేవి అద్దం చూస్తూ అలంకరించుకున్నట్లు మరో వైపు స్త్రీ పిల్లలకు పాలిస్తున్నతల్లి విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటాయి. 30వ తేదీన మాఘ శుద్ధ ద్వాదశి శుక్రవారం ఉదయం రుద్రా అభిషేకం, వ్యూహ వచనము కలశ స్థాపన శకట ఉత్సవం సాయంత్రం బండ్లు బోనాలు నిర్వహిస్తారు 31 తేదీన గురు వారం స్వామివారికి రుద్రాభిషేకము పుష్పార్చన శకట ఉత్సవం పాచీ బండ్లు. రాత్రి. పల్లకి సేవ. రథోత్సవం. నిర్వహిస్తారు.1వ తేదీన మాఘశుద్ధ పౌర్ణమి రోజున పార్వతి పరమేశ్వరులకు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.నిత్య అన్నదానం నిత్య భజన సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాలకు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి శ్రీ శ్రీ శ్రీ వూ"పా" రాజయోగి వెంకటస్వామి ఆత్మనంద ఆశ్రమం రుస్తుం పేట పీఠాధి పతులు ఈ కార్యక్రమానికి విచ్చేయు చున్నారు. అని ఆలయ పూజారి శ్రీ రవి కోటి వైద్య రామ శర్మ ఆలయ కమిటీ భక్త బృందం గ్రామ సర్పంచ్ దాసు, ఉప సర్పంచ్ గ్రామ పాలక వర్గ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేశారు.

# పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధిస్తాం



• రామాయంపేటలో జిల్లా విద్యాధికారి విజయ పర్యటన

**రామాయంపేట, జనవరి 28 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సమగ్రంగా సిద్ధం చేస్తున్నామని జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. గురువారం రామాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జిల్లా విద్యాధికారి విజయ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని శుద్ధమైన తాగునీరు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా విద్యాధికారి విజయ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్‌గా
# తులసీదాస్ నామినేషన్




**గుమ్మడిదల రూరల్ , జనవరి 29 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీకి జరిగే ఎన్నికల ప్రక్రియలలో భాగంగా 14వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మండలి తులసీదాస్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీలోని 14వ వార్డు లో నామినేషన్ దాఖలు చేసిన మండలి తులసీదాస్ గతంలో గ్రామపంచాయతీ పాలనలో సర్పంచిగా పదవి చేపట్టాడు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఉంటూ ఎన్నో పదులను చేపట్టి కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని సైతం ముందుకు తీసుకుపోయిన వ్యక్తిలో ఒక్కడు అని చెప్పవచ్చు. ప్రస్తుతం మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో 14వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# ఉచిత వైద్య శిబిరం

▪ ఉచిత వైద్య శిబిరం



**కొల్చారం డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో గురువారం నాడు సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం శుభ సూచకం అని గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది బిపి, షుగర్ టెస్టులను చేసి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ ఆరె రవీందర్, వార్డు సభ్యులు సుధాకర్, మమతా శ్రీనివాస్, చంద్రకల రాజప్ప, నవీన్, గంగయ్య,అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లయ్య, గ్రామస్తులు మల్లప్ప, ప్రభాకర్, రామయ్య,లింగప్ప,డీలర్ శివ శంకర్, రామకిష్టి,శ్రీశైలం,శివాజీ, ఆయలి శేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచ్ ప్రత్యేక చొరవ



**కొల్చారం జనవరి 29 (సిరి న్యూస్) :**కుల్చారం మండల పరిధిలోని అప్పగిపల్లి గ్రామంలో గ్రామంలో ప్రతి వార్డులో తిరిగి విద్యుత్ సమస్యలు వార్డు సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామంలో కొత్తగా సింగిల్ ఫేస్ 15 kv ట్రాన్స్ఫర్ లు విద్యుత్ తీగల బిగింపు కొత్త కరెంటు పోల్స్ లో వోల్టెజ్ గురించి అధికారులకు చెప్పడం జరిగింది దానికి అధికారులు సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో విద్యుత్ AE మహమ్మద్, లైన్ ఇస్పెక్టర్, లైన్మెన్ రాధాకృష్ణ,సిబ్బంది నజీర్, సిబ్బంది పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణా ఉపసర్పంచ్ చలం నర్సింలు వార్డు సభ్యులు సదాల నర్సిములు, రామాంజనేయులు, కదూరి సుశీలా మానేపల్లి సావిత్రి, మరియు గ్రామ ప్రజలు కొంగోటి వీరేశం రామమ్మా షేకులు, నేరల్ల శేకులు, దాది రమేష్, బాగాయల పోచయ్య, కిష్టయ్య, కొరంపల్లి వెంకటేశం తదితరులు పాల్గొనం జరిగింది

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



- వెంకట్రావు పేట లో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ పశు వైద్య శిబిరం
- జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ యస్. వెంకటయ్య

**కౌడిపల్లి జనవరి 29 ( సిరి న్యూస్) :** పాడి రైతులు గ్రామాలలో నిర్వహించే ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ ,పశు వైద్య శిబిరం. సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామం, లో పశు సంవర్ధక శాఖ, డి. ల్. డి. ఏ భాగస్వామ్యంలో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ , పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ మహమ్మద్ కుతుబుద్దీన్ , జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ యస్. వెంకటయ్య కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు, అలాగే చూలు తనిఖీలు, లేగ దూడలలో, దుద్దేలలో నట్టల నివారణ, సాధారణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్యం అందించడం జరిగింది. అలాగే జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ఎదలో ఉన్న పశువులలో కృత్రిమ గర్భధారణ చేయడం వలన మేలు జాతి ఆడ పశువులను పుట్టించడం ద్వారా రైతు ఆర్థికంగా బలపడ తాడని, చలికాలంలో పశువుల యాజమాన్యం గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా మొత్తం దసలవారీగా జరుగు తుందని, ప్రతి ఒక్క పాడి రైతు ఈ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, పశు వైద్య సిబ్బంది కిషన్ బాబు,వేణు, వీరారెడ్డి, రామకృష్ణ, సత్యానారాయణ,విట్టల్, కుమార్, కవిత, రఘుపతి, శైలజ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో 108 అంబులెన్సుల క్వాలిటీ ఆడిట్



- మందుల నిల్వలు, ఎక్విప్మెంట్ పనితీరుపై జీవీకే ఈఎంఆర్ఐ సమగ్ర పరిశీలన

**రామాయంపేట, జనవరి 28 (సిరి న్యూస్) :** రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలో సేవలందిస్తున్న 108 అంబులెన్సులపై జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ క్వాలిటీ ఆడిటర్ కిరణ్ కిషోర్ గురువారం క్వాలిటీ ఆడిట్ నిర్వహించారు. రామాయంపేట, నిజాంపేట, నార్సింగి ప్రాంతాలకు చెందిన 108 అంబులెన్సులను ఈ ఆడిట్‌లో భాగంగా సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సుల్లో ఉన్న అత్యవసర మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, అలాగే అంబులెన్సుల్లో వినియోగిస్తున్న వైద్య పరికరాల పనితీరు, నిర్వహణ ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ క్వాలిటీ ఆడిట్ నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 అంబులెన్సుల సేవలు నిరంతరం నాణ్యతతో కొనసాగేందుకు ఇలాంటి క్వాలిటీ ఆడిట్లు కీలకమని, భవిష్యత్తులో కూడా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో వేగవంతమైన, విశ్వసనీయమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (PM) సంపత్ గారు, ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ (EME) రవికుమార్, స్థానిక సూపరెంట్ లింబాద్ గారు, అలాగే ఇబ్బంది శ్రీనివాస్ గౌడ్, రమేష్, మంజుల, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బండమీదిపల్లి లో వ్యక్తి దారుణ హత్య

- పాత కక్షలు కారణమంటున్న కుటుంబ సభ్యులు

**వెల్దుర్తి, జనవరి 29, (సిరి న్యూస్) :**<వెల్దుర్తి మండలం శేంషా రెడ్డి పల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని బండమీదిపల్లి లో బుధవారం రాత్రి ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన వెలుగులోకి వచ్చింది. శేంషా రెడ్డి పల్లి తండా పంచాయతీ పరిధి బండమీది పల్లికి చెందిన గంపల బాలేష్ (47) అనే రైతు ఉదయమే బోరు మోటర్ బంద్ చేసి వస్తానని చెప్పి పొలం వద్దకు వెళ్లాడు. సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో తన కూతురు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ కలవకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అర్ధరాత్రి పొలం వద్ద కు వెళ్లి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న తన తండ్రిని చూసి తన కూతురు స్థానికులకు సమాచారం ఇవ్వగా, ఈ విషయమై స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా తూప్రాన్, శివంపేట, వెల్దుర్తి, మండలాలకు చెందిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాలేష్ మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, బలంగా కొట్టి చంపినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టానికి తూప్రాన్ కు తరలించారు.హత్య ఎవరు చేశారు, ఎందుకు చేశారనే కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన
# భోజనం అందించాలి

- వెల్దుర్తి ఎంపీడీవో ఉమారాణి





**వెల్దుర్తి,జనవరి 29, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం వెల్దుర్తి ఎంపీడీవో ఉమా రాణి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్కూల్ హెచ్ ఓ డి సాంబయ్య తో మాట్లాడుతూ విద్యార్థులకు సరైన సమయంలోనే భోజనం అందించాలని అలాగే నాణ్యమైన భోజనం, పరిశుభ్రత కూడా పాటించాలని ఆమె సూచించారు. భోజనం విషయంలో ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందేటట్టు చూడాలని ఆమె తెలిపారు. పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థులు త్రాగే నీటి వద్ద కూడా పరిశుభ్రంగా ఉంచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నవీన్ కుమార్, హెచ్వోడి సాంబయ్య, ఉపాధ్యాయ, బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు
# ప్రహరి గోడ పనులు ప్రారంభం



**శివంపేట్ జనవరి 29 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టిముక్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం ద్వారా పది లక్షల రూపాయల నిధులు మంజూరు అయినాయి. ఈ సందర్భంగా ప్రవారి గోడ పనులను స్థానిక సర్పంచ్ నవీన్ ముదిరాజ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి ధర్మారెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ లతో కలిసి ప్రవారి గోడ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పెద్ద గొట్టిముక్ల గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పథంలోకి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బేరి లావణ్య, వార్డు సభ్యులు అల్లాడి వీరేశం, నవీన్, సాయికుమార్, లక్ష్మణ్,హరీష్, మల్లమ్మ, వైష్ణవి, లతా,లక్ష్మి, మరియు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండవ రోజు 49 నామినేషన్లు

- ఊపందుకున్న నామినేషన్లు

**నర్సాపూర్ జనవరి 29 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రెండవ రోజు నామినేషన్లు జోరుగా సాగాయి గురువారం 49 నామినేషన్lu వచ్చినట్లు అధికారులు తెలిపారు ఇందులో BJP పార్టీ తరుపున 15, BRS పార్టీ తరపున 11, కాంగ్రెస్ తరుపున 13, CPM తరుపున 01, ADR పార్టీ తరుపున 02 ఇండిపెండెంట్ అభ్యర్థులు 07 నామినేషన్లు దాఖలు చేశారు రెండు రోజులలో 52 నామినేషన్లు వేశారని అధికారులు తెలిపారు

# 23 మంది విద్యార్థులకు అస్వస్థత

## దావత్‌లకెళ్లి పప్పుచారు తీసుకొచ్చారన్న విద్యార్థి

సంగారెడ్డి, సిరి న్యూస్ : మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వెలుగు చూసింది. మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత ఫుడ్ పాయిజన్ కావడంతో కడుపు నొప్పితో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. దీంతో పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై విద్యార్థులను నారాయణ ఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. డాక్టర్లు విద్యార్థులకు చికిత్స నందిస్తున్నారు. కాగా ఈ ఘటనపై విద్యా, వైద్య అధికారులు విచారణ ప్రారంభించారు. విద్యార్థులను ఇదే విషయమై అడుగగా.. ఆ రోజు తొట్టెల కార్యక్రమం ఉండే. అక్కడి నుంచి గరం చేసుకుని తీసుకొచ్చి మాకు పెట్టిర్రు అని ఓ విద్యార్థి చెప్పాడు. ఏం తిన్నరని మరో విద్యార్థినిని అడిగితే.. పప్పు చారు అని.. దావత్ లకెళ్లి తీసుకొచ్చి పెట్టిన్రని చెప్పింది. టీచర్ తన మనవడిని ఇంటికి తీసుకెళ్లి చారు తీసుకొచ్చిందంటూ ఓ మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యాహ్న భోజనం పట్ల స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం ఎలా ఉందో తాజా ఘటన అద్దం పడుతోంది.





# సర్వీస్ రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**రామచంద్రపురం(సిరి న్యూస్ 29) :** రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ వద్ద జరుగుతున్న సర్వీస్ రోడ్ వెడల్పు పనులను గురువారం అధికారులు, కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్ల రెడ్డి తో కలసి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీరు కాలనీ లో ఆగకుండా ముందు చేసిన పైప్ లైన్ నుంచి ఔట్లెట్ చెయ్యాలి అని అధికారులకు ఆదేశించిచారు. జాతీయ రహదారి వెడల్పు పనుల్లో భాగంగా ఆర్సిపురం రైల్వే ట్రాక్ నుంచి లింగంపల్లి వరకు అన్ని కాలనీ వాసుల డ్రైనేజీ ఔట్లెట్ పైప్లైన్ డామేజ్ అవుతుంది అని అన్నారు. కావున ప్రతోయపకరం అయిన చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని, లేని ఎడల రోడ్ పనులను చేయనీయకుండా చూస్తాం అన్నారు. అలాగే ఆర్సిపురం రైల్వే ట్రాక్,మెయిన్ రోడ్ బజాజ్ షోరూం, అశోక్ నగర్, జ్యోతి థియేటర్ వద్ద ఓపెన్ డ్రైన్ లు ముందు ఉన్న రోడ్ వరకు పైప్లైన్ ఉనాయి, ఇప్పుడు సర్వీస్ రోడ్ పనుల వల్ల అన్ని డామేజ్ జరుగుతాయి కావున బాక్స్ డ్రైన్ లు అన్ని ప్రదేశంలో కట్టి నీరు మళ్లించాలి అని ఆదేశించారు. త్వరలోనే పై అధికారులతో స్థానిక కాలనీ అధ్యక్షులు, నాయకులతో కలిసి వినతిపత్రంలో ఇస్తాం అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫీసర్ స్వామి, నేషనల్ హైవే కాంట్రాక్టర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, ఏఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కేతకి ఆలయానికి వెండి నాగ పడగ బహూకరణ





**ఝరాసంగం జనవరి 29 సిరి న్యూస్ :** జిల్లాలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి గురువారం రామచంద్రపురం వాస్తవ్యులు కృష్ణమూర్తి శశికళ దంపతులు సుమారు రెండు కిలోల వెండి నాగపడగను స్వామివారికి బహూకరించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కృష్ణమూర్తి శశికళ దంపతులకు ఆలయ కార్యనిర్వాహన అధికారి శివ రుద్రప్ప పూలమాలశాలులతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మల్లయ్య స్వామి, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

# పేట మున్సిపాలిటీలో నామినేషన్ల జోరు





**సదాశివపేట. జనవరి 29. (సిరి న్యూస్)** పేట మున్సిపాలిటీలో నామినేషన్ల జోరు. ఎన్నికలలో భాగంగా గురువారం నాడు సదాశివపేట మున్సిపాలిటీ లో నామినేషన్లు జోరుగా కొనసాగాయి. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ర్యాలీలతో, బాణాసంచా పేలులతో భారీ జనాలతో ర్యాలీలో నిర్వహించారు. నామినేషన్ పార్టీల వారీగా కాంగ్రెస్ 39, బిఆర్ఎస్ 27, బిజెపి 15, ఇండిపెండెంట్ 10, ఏఐఎంఐఎం 2 నామినేషన్లు రావడం జరిగింది.





# రామచంద్రారెడ్డి నగర్ అభివృద్ధికి కృషి చేస్తా



**రామచంద్రపురం(సిరి న్యూస్ 29) :**<రామచంద్రాపురం డివిజన్లోని రామ చంద్రారెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

కాలనీకి నూతన అధ్యక్షుని గా ఎన్నికైన మల్లారెడ్డిని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శాలువాతో సత్కరించిన అనంతరం కలిసి కాలనీ విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తాను ముందుంటానని అన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అందరూ కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కాలనీవాసులతో కలసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.